క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం కాచారంలో ఫిబ్రవరి 3, 4తేదీల్లో నిర్వహించనున్న రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ప్రభుత్వ విప్, రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీబీనగరం లక్ష్మణ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగు బాల్‌నర్సయ్య, ప్రైవేటు వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా సెక్రటరీ ఆకుల శ్రీనివాస్, పీఈటీలు మంగళగిరి నరేష్, బర్మ మనోజ్, సుంచు బాలేష్, సుంచు వినోద్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

మూలమలుపుల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని జేతురాంతండ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు మూలమలుపులను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. నేషనల్ హైవే ఈఈ, ఆర్ అండ్ బీ ఈఈ, ట్రాఫిక్ ఏసీపీతో మాట్లాడి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశాన్ని ఎంపీపీ గంధమల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక సర్పచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గుండ్లగుడె సర్పంచ్ ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి, వడ్ల నవ్యశోభన్‌బాబు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో మండలంలోని వేములకొండ ఎంపీటీసీ సామ రాం రెడ్డి మండలంలోని పరిధిలోని వేములకొండ, ముద్దాపురం, వెంకటాపురం, గురునాథ్ పెల్లి గ్రామాల సర్పంచ్‌లను, వార్డు సభ్యులను మంగళవారం శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు కొత్త నర్సింహ, ఉప్పల్ రెడ్డి, జువ్వి మంజుల, బోధ లక్ష్మి బాలయ్య పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ఆత్మకూరు(ఎం): జాతీయ పుడమి సేవా రత్న అవార్డు గ్రహీత, సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానించారు. అదేవిధంగా నాటక రంగంలో విశేష ప్రతిభను కనబరిచి సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న పైళ్ల దామోదర్‌రెడ్డిని, శ్రీరామలింగేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన గుండెగాని ఐలయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లవనం నరేందర్‌కు..

రామన్నపేట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఫైర్‌మెన్ అవార్డు అందుకున్న రామన్నపేటకు చెందిన లవనం నరేందర్‌ను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరోద్దీన్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, గోదాసు శ్రీను, కొమ్ము శేఖర్, పల్లపు రవి, నోముల ప్రవీన్, మహేశ్వరం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా బస్వయ్య

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పాంకుంట్ల బస్వయ్య, కో కన్వీనర్‌గా కంజర్ల గణేశ్, పట్టణ కన్వీనర్‌గా పెద్దల శ్రీనును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింగ్‌రావు, చక్రపాణి, యాదగిరి, శాపాక భిక్షపతి, మీసాల గణేశ్, యాకరి మహేశ్, సంజీవ, కిషన్, లింగస్వామి, కరగల్ల కుమార్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు మంగళవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, లింగయ్య యాదవ్, ఆవుల సత్యనారాయణ, జనుగల మల్లేష్, ఆవుల అంజయ్య, పిట్టల సుధాకర్, కసరబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు మారోజు వీరన్న జయంతి ఉత్సవాలు

మోత్కూరు : తిరుమలగిరిలో మారోజు వీరన్న జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించనున్నట్లు విశ్వ బ్రాహ్మణ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారోజు సోమాచారి తెలిపారు. మంగళవారం జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న సోదరుడు మారోజు పాండు, వెంకటాచా రి, కొల్లోజు శివ, నవీన్, బ్రహ్మాచారి, ఆంజనేయులు, సత్యనారాయణచారి, మారోజు వెంకన్న, అడ్డబొట్టు చారి, బ్రహ్మాచారి పలువురు నాయకులు తది తరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

భువనగిరిటౌన్ : పట్టణంలోని గాంధీ పార్కులో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు రవికుమార్, వెంకటేశ్వర్లు, జహంగీర్, నర్సింహ, మజహార్, అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఉన్న గాంధీజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు గౌళికార్ అరుణరాజేష్, సీస విజయలక్ష్మి కృష్ణగౌడ్, జంపాల నవీన్, నాగరాజు, తీగల చందు, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పలువురు నాయకుల నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయ కులు పసుపునూరి వీరేశం, వెంకటేష్, పుట్ట మల్లేషం, కుండె సంపత్, చింతకింది మురళి, బింగి రవి, సరాబు సంతోష్, సంపత్, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు కక్కిరేణి గ్రామంలో మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, బుక్కా ఈశ్వరయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు ఈశ్వరయ్య, కొంపల్లి సుదేష్, కొంపల్లి విజయానందం, నర్సయ్య, రాయిని మధు, నవీన్, శ్రీను తమ్మిశెట్టి సందీప్, సతీష్, శీల నాగభూషణం, సైదులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

బొమ్మలరామారం : మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ హేమంత్ రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్, యంజాల కళ, రాజేష్ , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి చంద్రశేఖర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, ఈశ్వర్, గిరి ప్రసాద్, సలీం, బాసారం బాబు, శంకర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, రాజాపేట, చల్లూరు గ్రామాల్లో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సర్పంచ్‌లు, ఆయా పార్టీల అధ్యక్షుపాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు కోరె మల్లేశం, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నోముల యాదగిరి, కట్టెకోల హన్మంతు గౌడ్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీపార్క్‌లోని విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ సుధాకర్, వెంకట్, అభిలాష్, శశికుమార్, లావణ్య, రాధిక, శివకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, సూపరింటెండెంట్ హరిశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ దాచ శ్రీను, సూపరింటెండెంట్ దేవేందర్, పాచిల్ల ఉప సర్పంచ్ భాస్కర్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రామన్నపేట: గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ



రాజాపేట: మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

భువనగిరి టౌన్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడుదామని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఫిబ్రవరి 26న నిర్వహిస్తున్న బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కొండమడుగు నర్సింహ, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, పల్లెర్ల అంజయ్య, గుంటోజు శ్రీనివాసచారి, సల్లూరి కుమార్, కూకుంట్ల చొక్కాకుమారి, బాలయ్య, భిక్షపతి, యాదయ్య ఊశయ్య, అంజయ్య, కొండాపురం యాదగిరి, పద్మ, కిషన్, సాగయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

వలిగొండ : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీటీఓ గంట రవీందర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని పవిత్రాత్మ, గాయత్రి పాఠశాలల్లో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడొద్దన్నారు. కారులో ప్రయాణించేటప్పుడు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్‌రైస్ ఆస్పత్రి సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందికిపైగా డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సురేష్, సంతోష్‌కుమార్, భానుప్రసాద్, నాగకృష్ణ, సాంబశివరావు, రామకృష్ణ, సిద్దార్థ, ప్రవీణ్‌రెడ్డి, సాంబశివ, కల్పన, సంగీత, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : మాట్లాడుతున్న డీటీఓ రవీందర్

జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బొమ్మలరామారం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్వ హేమంత్ రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్,యంజాళ కళ, రాజేష్ పైలెట్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, మైలారం ఈశ్వర్,తత్తరి గిరి ప్రసాద్, సలీం, బాబు, శంకర్ పాల్గొన్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

చౌటుప్పల్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆయన వెంట బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.



జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి



బొమ్మలరామారం : కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని వ్యక్తిగతంగా దూషించి, అనుచరులతో దాడి చేయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం ఉందన్న అహంకారంతో మంత్రి నైతిక విలువలను గాలికివదిలేశారని విమర్శించారు. ఈ సమావేశంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, ఆనంద్, దేశగోని రమేష్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బొమ్మలరామారం : జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను అమలు చేయాలని అడిగిన జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. రైతు బంధు పడలేదని అడిగితే రైతులను కించ పరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మచ్చ శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రమౌళి,కొండోజు చంద్రమౌళి, పెద్ది రెడ్డి మల్లా రెడ్డి, పోషం రెడ్డి,నవీన్ గౌడ్, జూపల్లి భరత్, బండి మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిది నియంతృత్వ ధోరణి

రాజాపేట : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిది నియంతృత్వ ధోరణి అని మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సట్టు తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల దాడి చేయడం తగదన్నారు. జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిజస్వరూపం ఎంటో ప్రజలకు తెలిసిందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, బీఆర్ఎస్ మండల, పట్టణశాఖ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, నాయకులు కోట మల్లారెడ్డి, చిట్టిపోలు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, గునిగంటి మల్లేశ్, నోముల మాధవరెడ్డి, కుడికాల బలరాం, చేరాల నర్సింహ, మునుకుంట్ల బాలచంద్రం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు సర్వసభ్య సమావేశం

బీబీనగర్: 15వ ఆర్థిక సంఘం నిధుల యాక్షన్ ప్లాన్‌పై కార్యచరణ ప్రణాళికను రూపొందించేందుకు బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీవాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలన్నారు.

నేడు గద్దర్ జయంతి

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్ భవనంలో బుధవారం ఉదయం 11గంటలకు మహాజన గళం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల గణేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నా యకులు, ఉద్యమ నాయకులు హాజరు కావాలన్నారు.

నేడు పౌరహక్కుల దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వీరాబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రామన్నపేట : మండలంలోని బి.తుర్కపల్లి శివారులోని మూసీనది నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జ్ఞాన సుందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన పెండెం నరేందర్ ఇటీవల మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని 1992–93బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించారు. అనంతరం రూ.50 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రాంచంద్రరెడ్డి, ఐలయ్య, శ్రీనివాస్‌గౌడ్, ఆకుల శేఖర్, నర్సింహులు, యాదగిరి, బాలునాయక్, మల్లేశ్, రామ్‌సింగ్, రాజుగౌడ్, సలీం, నర్సింహచారి, శంకర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన అంతటి ప్రశాంతి అనారోగ్యంతో బాధపడుతుంది. ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి ప్రకటించిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన గొలుసుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 10వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, కిష్టయ్య, దుర్గయ్య, రాజు, వీర పెద్దులు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

వలిగొండ : వలిగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ లాల్‌ను మంగళవారం యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బతిని నాగేష్, పూసుకూరి లింగ స్వామి, శ్యామల సాయి కుమార్, గొలుసులు దుర్గాప్రసాద్, కాల్కూరి మధు, మైసోళ్ల వేణు, పిట్టల శేఖర్, వెంకటేష్, మత్స్యగిరి పాల్గొన్నారు.

హద్దురాళ్ల పరిశీలన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు వెంట 113 సర్వే నంబర్‌లో గల భూములను ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేసి అన్యాక్రాంతమైన భూమిని గుర్తించి హద్దు రాళ్లు పాతారు. సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెవెన్యూ అధికారులు గుర్తించిన భూమిలో రాళ్లు పాతి పాట్లుగా చేశారు. కాగా మంగళవారం సంబంధిత స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి, తొర్పునూరి రవి పరిశీలించారు. విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోదా అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకమైన చెప్పులు, సెల్ఫ్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం సామూహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి శ్రీవాణి, బస్వరాజ్, సతీష్, జ్యోతి, దరణికుమార్, నోడల్ పర్సన్ ఎం. ఏ బేగ్, హెల్త్‌సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. శరీరంపై నొప్పి లేని మచ్చలు ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, క్రాంతి కుమార్, డాక్టర్ తేజ, బీబీనగర్ ఏయిమ్స్ వైద్యులు భరత్, జనార్దన్, నూర్జాహాన్, ఇంద్రజ్యోతి, ప్రవీణ్, సుజాత, గీత, కవిత, గీతాంజలి, అనురాధ పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, సబ్ సెంటర్లలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ స్లీవా, సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎస్ఎం రాములమ్మ, సైదమ్మ, పల్లె డాక్టర్ ఎడ్ల దివ్యశ్రీ, ల్యాబ్ టెక్నీషియన్ జనార్దన్, పీహెచ్‌సీ డీఈఓ మధు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సామూహిక ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు



మోత్కూరు : ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల 2006 –07 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిట్టా మల్లా రెడ్డి, సత్తిరెడ్డి, కమలాకర్, విజేందర్ రెడ్డి, నర్సింహ రావు, ప్రభాకర్, రాములమ్మ, సురేష్, పరమేష్, వలిభాష, కాసుల శ్రీను, రాజు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు

భువనగిరి రూరల్ : ప్రజాపాలన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భువనగిరి మండలంలోని వడపర్తి, భువనగిరి తిమ్మాపురం, వీరవెల్లి, నమాత్‌పల్లి, బండసోమారం, తుక్కాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టు ముంపు బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్‌లు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పిన్నం లత రాజు, నానెం పద్మ కృష్ణ గౌడ్, కల్పన, ఎల్లంల జంగయ్య యాదవ్, ఎడ్ల సత్తిరెడ్డి, రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 31మంది విద్యార్థులకు యువ టీం కన్వీనర్ సుదగాని రాజు గౌడ్, బింగి నరేష్‌లు మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. యువ టీం సభ్యులు అన్ను కిశోర్, పట్నం ప్రణయ్, కుసుమ సాయి తేజ, మాదాసు రుత్విక్, బడె పరిమలరాజ్, కంకల మహేష్, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని చింతలగూడెం, దామెర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షించారు. అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పాదరక్షలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యుడు జయంత్‌కుమార్, చింతలగూడెం సర్పంచ్ ఆవుల రేణుకగణేష్, దామెర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌జీ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యుడు బి.కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు శ్యామల, శ్రీనివాసరావు, హనుమంతు, రవీందర్‌రెడ్డి, భవాని పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు.

పేదలకు ఇళ్లు ఇవ్వాలని వినతి

భూదాన్‌పోచంపల్లి: పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కోట రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఎళ్లుగా పేదలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ఇల్లు లేని పేదలకు ఇళ్లు ని ర్మించి ఇవ్వాలన్నారు. సొంత ప్లాటు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఇవ్వాలని డి మాండ్ చేశారు. ఇప్పటికే పూర్తి చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిరుపేదలకు పంచాలని కోరారు. కార్యక్రమంలో గూడురు అంజిరెడ్డి, మంచాల మధు, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ పంచాయతి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, కార్యదర్శి ఆనంద్ ఉన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

ఆత్మకూరు(ఎం): మండలంలోని గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీఓ నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2న ప్రత్యేక అధికారులు పంచాయతీల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.